9 మే 1997

రూ. 10/-

# బొబ్బిలిపులి

సామాజిక రాజకీయ వారపత్రిక



## ఉరుముతున్న గిరిజనులు



వంగతోట కాడ వల్లకాదంటున్న బావ



## ఉరుముతున్న గిరిజనులు

# బిక్కుబిక్కుమంటున్న బక్కరైతులు

# నిద్దరోతున్న ప్రభుత్వం

దశాబ్దాల తరబడి తమను దోచుకుంటున్న పెద్దమనుషులు ఎవరో - 'పశ్చిమ గోదావరి' గిరిజనులకు అర్థమైపోయింది. "అడవి తల్లీకి......... దణ్ణాలు" మాత్రమే పెడుతూ వస్తున్న చేతులు ఇప్పుడు విల్లంబులు సంధిస్తున్నాయి. "మా భూములపై పెత్తనం చేయడానికి మీరెవర్రా?" అంటూ గిరిజన గొంతులు - ఏకకంఠంతో - గర్జిస్తుంటే, సమాధానం చెప్పలేక - అధికార యంత్రాంగం కకావికలై పరుగులు తీస్తున్నది. గిరిజనుల కోసం కేవలం చట్టాలు మాత్రమే చేసి, చేతులు దులిపేసుకున్న ప్రభుత్వాలు - గిరిజన ప్రాంతాలలోని గిరిజనేతరులను జీవచ్ఛవాలుగా మార్చి వేశాయి. "చట్టాలు చేయడం మా వంతు - తన్నుకు చావడం మీ వంతు" అంటున్నాయి. చిత్తశుద్ధి లేని ప్రభుత్వాలు చేసిన గిరిజన చట్టాల ఫలితంగా పశ్చిమగోదావరి జిల్లాలోని 'ఏజెన్సీ ప్రాంతం' అయిన జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, పోలవరం మండలాల్లో - ప్రస్తుతం నెలకొని వున్న పరిస్థితులపై 'బొబ్బిలిపులి' ప్రత్యేక కథనం....